RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 32 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి మంగళవారం 10-03-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు



- లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు
- నంద్యాల జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు




**నంద్యాల, మార్చి 09 (నేటి మనదేశమ్) :** శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజక వర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో తరువాయి 2లో..

## భారత్ విజయపతాక.. ఉప్పొంగిన విశాఖ

- టీ20 ప్రపంచకప్ గెలుపుతో నగరంలో సంబరాలు
- బీచ్‌రోడ్డులో త్రివర్ణ పతాకంతో అభిమానుల సంబరాలు





**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** టీ20 ప్రపంచకప్‌ను టీమ్ ఇండియా సొంతం చేసుకోవడంతో ఆదివారం రాత్రి విశాఖ నగరంలో సంబరాలు జరి గాయి. క్రీడాభిమానులు ఎక్కడి కక్కడ రహదారులపైకి వచ్చి బాణసంచా పేల్చారు. కేక్‌లు కట్ చేసి, మిఠాయిలు పంచారు. బీచ్‌రోడ్డులో జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. ఫైనల్ మ్యాచ్‌కు నగరంలో పలుచోట్ల ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. కిన్నెర థియేటర్‌లో బిగ్ స్క్రీన్‌పై మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా వీక్షించారు. భారత్ బ్యాటర్లు సిక్స్‌లు, ఫోర్లు కొట్టినప్పుడు, జట్టు బౌలర్లు వికెట్లు తీసినప్పుడల్లా కేరింతలు కొట్టారు.

### ఎఐ మీద కాదు

## ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

- పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల



**అమరావతి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను తరువాయి 2లో..

### రైతుల రుణాలపై కేంద్రం

## కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 09 :** దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాల రైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



**మంగళగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కలను మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టారు. కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజీ దిగువన కుడి వైపు 0.900 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.294.20 కోట్లతో పనులు చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఇటీవల ఆమోదం తెలిపింది.

**హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్**

మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ తరువాయి 2లో..

## క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది: జై శంకర్



**న్యూఢిల్లీ, మార్చి 09 :** పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ సోమవారం రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను భారత ప్రభుత్వం ఎప్పటకప్పుడు అప్రమత్తం చేస్తోంది. గల్ఫ్ దేశాలు భారత్‌కి ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములుగా ఉన్నాయి'.. 'గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు భారతీయుల కోసం ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నాయి. క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. భారతీయుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేశాం. టెహ్రాన్‌లో ఉన్న భారత రాయబార తరువాయి 2లో..

## అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్






**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, మార్చి 09 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ విద్యాదరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇంచార్జ్ డి ఆర్ ఓ శేష శైలజ, ఏ డి సి సత్యవేణి, విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. సోమవారం నిర్వహిం తరువాయి 2లో..

### పదోతరగతి విద్యార్థులతో మంత్రి డీఎస్‌బీవీ స్వామి వీడియో కాన్ఫరెన్స్



**మార్కాపురం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో మంత్రి డీఎస్ బీవీ స్వామి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పరీక్షల పట్ల భయం పోగొట్టేలా విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒత్తిడికి గురికాకుండా తరువాయి 2లో..

## హై టెన్షన్.. కవిత అరెస్ట్..



**ఖమ్మం జిల్లా, మార్చి 09 (నేటి మనదేశమ్) :** ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

**నిర్వాసితులతో కలిసి ర్యాలీ.. :** ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత ఈరోజు(సోమవారం) ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జడ్పీ సెంటర్ వద్ద ఆందోళన..: ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. తొలుత పెదవడ్లపూడి గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం రూ.14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజక వర్గాల్లోని 25,344 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. నీటిని ఎత్తిపోసేందుకు నాలుగు పంపులను అమర్చారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయించారు.

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తు న్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యంకల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

## క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై
## భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది: జై శంకర్

కార్యాలయం పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. గల్ఫ్ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భారత విమానయాన సంస్థలు భారత ప్రజలను వెనక్కి తీసుకు వస్తు న్నాయి. భారత్ రావాలనుకునేవారికి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. దోహా, జోర్డాన్‌లో ఉన్నవారికి సాయం అందజేస్తున్నాం ఇరాన్‌లో పరిస్థితులపై ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రితో మాట్లాడాను' అని అన్నారు.

**దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం :** క్రూడ్ ఆయిల్ విషయంలో జరుగుతున్న ప్రచారానికి కేంద్ర మంత్రి జై శంకర్ చెక్ పెట్టారు. క్రూడ్ ఆయిల్ కోసం దేశ, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టబోమని స్పష్టం చేశారు. 'భారతీయుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. దేశ ప్రయోజనాలే ఎల్లప్పుడూ సర్వోన్నతంగా ఉంటాయి' అని అన్నారు. దేశంలోని చమురు నిల్వలపై ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో జై శంకర్ మాట్లాడుతూ.. విశాఖపట్నం, మంగళూరు, పడూర్ మొదలైన వ్యూహాత్మక కేంద్రాలతో పాటు పైప్‌లైన్లు, ట్యాంకులు, సముద్ర నౌకల్లో దాదాపు 4 వేల కోట్ల లీటర్ల చమురు నిల్వలున్నాయని వెల్లడించారు.

## హై టెన్షన్.. కవిత అరెస్ట్..

కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.


## అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 425 వినతులు అందాయి. వాటిలో పోలీసు శాఖకు సంబంధించి 22, జీవీఎంసీ సంబంధించి 62 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 121, మరియు రెవెన్యూ క్లినిక్ కు 220 వినతులు వచ్చాయి.

## పదోతరగతి విద్యార్థులతో మంత్రి డీఎస్‌బీవీ స్వామి వీడియో కాన్ఫరెన్స్

ప్రశాంతంగాపరీక్షలు రాయాలని సూచించారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి ప్రోత్స హిస్తోం దన్నారు. ఏపీలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

## కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



- రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- కేజీహెచ్ కు పెరుగుతున్న రోగుల సంఖ్య
- కేజీహెచ్ లో అప్కాస్ సిబ్బందికి 10 నెలలు లేవు..
- అరకొర సిబ్బందితో వైద్యం - వైద్యులపై పెరుగుతున్న ఒత్తిడి
- కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :**కేజీహెచ్ లో వైద్యం పొందుతూ మృతి చెందిన బాలుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఇది ప్రభుత్వ హత్యగా ఆయన అభివర్ణించారు. ఇటీవల కేజీహెచ్ లో ఇటువంటి ఘటనలు వరుసగా జరుగుతున్నాయని తిరిగి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు.చాలావరకు ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ఎక్కువమంది ప్రజలు కేజీహెచ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. దీంతో ఈ ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది అన్నారు.అయితే కేజీహెచ్ లో సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు.అక్కడ పనిచేస్తున్న పరిమిత సిబ్బంది ఎక్కువగా వస్తున్న రోగులకు మంచి చికిత్స అందిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. కే జి హెచ్ కు వస్తున్న రోగుల డిమాండ్ మేరకు ఎక్కువ సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు.కానీ అటువంటి పరిస్థితి లేదని వాపోయారు.ఈ కారణంగా ఇక్కడ వైద్యులు ఎక్కువ సమయం కేటాయిస్తూ పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆరేళ్ల వానపల్లి అక్షయ కుమార్ చికిత్స పొందుతూ ఇక్కడ మృతి చెందడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాలుడికి ఆపరేషన్ జరిగిన రోజునే కేజీహెచ్ లో 13 సర్జరీలు జరిగాయని చెప్పారు.కానీ దురదృష్టవశాత్తు ఆ బాలుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఆ బాలుడు తండ్రి వాచ్మెన్ గా పనిచేస్తున్నాడని చాలా దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉందని తెలిపారు.ప్రభుత్వం మానవత్వంతో స్పందించి ఆ బాలుడు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు.ఆ కుటుంబానికి తక్షణమే 20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగేకేజీహెచ్లో రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ అవసరమైన పోస్టుల భర్తీ చేయకపోవడంతో వైద్యులపై పని ఒత్తిడి అధికంగా ఉందన్నారు.మానవతా దృక్పథంతో వైద్యులు పనిచేస్తున్నప్పటికీ మ్యాన్ పవర్ లేకపోవడంతో తప్పిదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అలాగే వైద్య పని ఒత్తిడి తగ్గించేలా సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, రొంగలి జగన్నాథం, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 42వ వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా):

**అనంతగిరి 1 నేటి మనదేశమ్, అల్లూరి సీతారామరాజు జిల్లా, బ్యూరో :** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణకు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి పలు సంక్షేమ చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు అందుతున్న వేతనం సుమారు రూ.10,500 ఉండగా, దానిని రూ.11,500కు పెంచుతూ అదనంగా రూ.1,000 ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ సహాయకుల వేతనాల పెంపుపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, అవసరమైన సామగ్రి అందించడం, చిన్నారులకు పోషకాహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ మెరుగుపడేందుకు అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, కార్యకర్తల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మహిళా నాయకులు మహేశ్వరీ, కళావతి, వార్డ్ సభ్యులు రాంబాబు, మల్లేష్, ప్రసాద్, రాజేంద్ర, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కందుల సేవలు ప్రశంసనీయం




- విశాఖవ్యాప్తంగా విస్తరిస్తున్న సేవలు
- నిస్వార్థ సేవలు ద్వారా స్ఫూర్తిగా నిలుస్తున్న వైనం
- డాక్టర్ కందుల ఆధ్వర్యంలో నవ వధువుకు బంగారు తాళిబొట్టు అందజేసిన సిపి

**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :**ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, సంఘ సేవకునిగా ప్రజలకు విశేషంగా సేవలు అందిస్తూ ఎంతోమంది అభిమానాన్ని పొందిన వ్యక్తి డాక్టర్ కందుల నాగరాజు అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కొనియాడారు.

గ్రీవియన్సీలో భాగంగా తనను కలిసిన నవవధువును సిపి ఆశీర్వదించారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో సీతమ్మ పేటకు చెందిన నవ వధువు త్రివేణికి సిపి చేతుల మీదుగా బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలు, పసుపు కుంకుమ అందజేశారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేస్తూ అందరి హృదయాలలో డాక్టర్ కందుల నాగరాజు చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.

తన వద్దకు సహాయం కోసం ఎవరు వచ్చినా సరే తక్షణమే వారికి సహాయం చేయడం ఆయనకు అలవాటని ప్రశంసించారు.

ఈ రోజులలో కూడా ఇలా నిస్వార్థంగా సేవలు అందిస్తూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరు లేరని అభినందించారు.

భవిష్యత్తులో కూడా ఆయన సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నవ వధువుకు సిపి ఆశీర్వాదాలు అందించడం చాలా సంతోషమని చెప్పారు. విశాఖ నగరానికి డాక్టర్ శంఖబ్రత బాగ్చి సిపిగా వచ్చినప్పటి నుంచి విశాఖలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నాయని తెలిపారు.విధి నిర్వహణలో ఒక ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన ఆయన, సామాజిక సేవలో కూడా ముందు ఉంటూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కందుల కృష్ణ , శంకరావు , వర ,

శ్రీదేవి, కోదండమ్మ , హేమ , కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**భీమునిపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :**

దివీస్ చుట్టుపక్కల పంచాయితీలలో గల గ్రామాలలో మహిళలకు ఆదాయ మార్గాలు పెంపొందించాలనే సంకల్పంతో శిక్షణా కేంద్రం నెలకొల్పి సుమారు 700 మంది మహిళలకు కుట్టు పని , మగ్గం, సౌందర్య అలంకరణ, వంటకాలు జ్యూట్ బాగ్స్, కంప్యూటర్, మొదలైన శిక్షణలు నిర్వహిస్తుంది.విశాఖపట్నం నగర పోలీస్ కమీషనర్ సూచనలతో క్రీడా రంగంలో కూడా ఆడవారిని ప్రోత్స హించాలనే సూచనతో మునుపెన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా ఆడవారికి "దివీస్ నారి ప్రో కబడ్డీ - 2026" పేరుతొ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారు 8 టీములులో 92 మంది స్త్రీలూ 7 పంచాయితాలనుండి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2 రోజుల పాటు "వైజాగ్ కబడ్డీ అసోసియేషన్ కమిటీ" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో అన్ని టీములు సుమారు నెలరోజులే ప్రాక్టీస్ చేసినప్పటికీ ఎంతో ప్రతిభను చూపారని అంతే కాక అత్యంత చాకచక్యంగా ఆట తీరు ఉందని ఈ పోటీలను గతంలో ఈ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించారని పలువురు వీక్షకులు దివీస్ యాజమాన్యాన్ని అభినందించారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
మెటీరియల్స్ సరఫరా చేయుట
(1) టెండరు నెం. 30257203A, తేదీ. 27.02.2026
పని పేరు: వైడ్ బేస్ కర్వ్ PSC స్లీపర్లు (RT-8979-8982) కొరకు కర్వ్ చెక్ రైల్ (RT-8985)నకు CI బ్రాకెట్స్ సప్లయి చేయుట. వారంటీ కాలం: సప్లయి తేదీ తర్వాత 30 నెలలు. పరిమాణం: 39332 నెంబర్లు.
(2) టెండరు నెం. 30265150, తేదీ. 27.02.2026
పని పేరు: బ్రాడ్ గేజ్ ట్రాక్ మెయింటెనెన్స్ కొరకు ఎలక్ట్రానిక్ ట్రాక్ మరియు టర్నవుట్ గేజ్ సప్లయి చేయుట. వారంటీ కాలం: సప్లయి తేదీ తర్వాత 30 నెలలు. పరిమాణం: 139 నెంబర్లు.
వారంటీ కాలం: డెలివరీ తేదీ తర్వాత 30 నెలలు. (రెండు టెండర్లు కొరకు). తనిఖీ చేయు వారు: TPI ఏజన్సీ (రెండు టెండర్లు కొరకు).
సూచన: మెటీరియల్‌ను 30 నెలలులోగా (వ.నెం. 1 కొరకు) మరియు 90 రోజులలోగా (వ.నెం. 2 కొరకు) సప్లయి చేయవలెను.
టెండరు తెరచు తేదీ & సమయం: 30.03.2026న 1500 గంటలకు (రెండు టెండర్లు కొరకు).
పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-1193/Q/25-26

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానానికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపి వేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీ యులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గా లను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్ని స్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణా మాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కని పించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

# ఇక ప్రజల్లోకి వెళ్దాం...!

- కూటమి అరాచకాలను ఎండగట్టాలి
- రెండురోజులుగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయండి
- దక్షిణ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** జగన్మోహన్ రెడ్డి కన్నా మించి పథకాలు ఇస్తామని అమాయక ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు రెండు రోజులోగా క్యాడర్ రిజిస్ట్రేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని దక్షిణ వైసీపీ శ్రేణులకు ఆదేశించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం దక్షిణ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీ విజయ డంకా మోగిం చాలన్నారు. క్యాడర్ రిజిస్ట్రేషన్ 100% పూర్తిచేసి డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభించే విధంగా ఐడి కార్డులు అందజేసి పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి ఒక్కరికి ఎటువంటి సిఫార్సులు లేకుండా సముచిత స్థానం కల్పించడానికి అధిష్టానం సిద్ధంగా ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే రథసారధులని, జగన్మోహన్ రెడ్డి ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూసేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తుంగలో తొక్కారన్నారు. అన్ని వర్గాల ప్రజలతోపాటు జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధికి తూట్లు పొడిచారన్నారు. విద్య వైద్యాన్ని పూర్తిగా అటకెక్కించారని వాసుపల్లి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా పార్టీ క్యాడర్ను బలో పేతం చేయాలని వాసుపల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తక్షణ నియోజకవర్గ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 33 రోడ్లకు ప్రతిపాదనలు పంపిన ఎంపీపీ



**అనంతగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** గిరిజన ప్రాంతంలో పాడేరులో ఐటీడీఏ ఏర్పడి సుమా రు 50 సంవత్సరాలు అవుతున్నప్పటికీ అనంతగిరి మండలంలోని అనేక గ్రామాలకు కనీసం మట్టి రోడ్లు కూడా లేవు గిరిజనులు అనేక అవస్తలు పడుతున్నారు ఇటీవల కాలంలో లంగుపర్తి పంచాయితీ మల్లిపాడు గ్రామంలో పురిటి నొప్పులతో డోలిమోతపై ఆసుపత్రికి బయలుదేరి మార్గమధ్యలో డెలివరీ అయినట్లు పత్రికల్లో వచ్చిన ఘటనను స్పందించిన అనంతగిరి ఎంపీపీ శ్రీమతి తడభారికి మితుల అనంతగిరి మండలంలోని రహదారులు లేని మారుమూల గ్రామాలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మట్టి రోడ్లు వేయుటకు గాను ఎంజిఎన్ఆర్ఈ జిఎస్ ఏ పి ఓ గారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతగిరి వారికి, ఎంజి ఎన్ఆర్ఈజిఎస్, ఏ పి డి గారికి ఈ క్రింది రోడ్లకు మంజూరు కొరకై ప్రతిపాదనలు పంపించడం అయినది.

గరుగుబిల్లి పంచాయతీ,

1 చిన్న పూతికవలస పెద్ద పూతికవలస. 2 కొరమానువలస ,3 పైడిపర్తి 4 ,కొండపైకి

కొత్తూరు పంచాయతీ, 1 చిట్టాల గరువు2 టెంక బుడ్డి 3 బూసుపాడు 4 కొత్తవలస.

పెదకోట పంచాయతీ, 1 చింతలపాలెం పైనంపాడు పంచాయతీ 1 మూలపుటు2 ఈదుల పుటు. వెంగడ పంచాయితీ, 1 సుకుడు పుట్టు 2 మంద్రు వలస 3 గోమ్మంగిపాడు 4 ధనుసన వలస. కోనాపురం పంచాయతీ, 1కితలంంగి టు ఆర్ కె నగర్ 2వంటల మామిడి. చిలకల గడ్డ పంచాయతీ, 1 కొత్తవలస 2 కొత్తయ్య తోట ఎన్ ఆర్ పురం పంచాయితీ, 1 కురమానువలస 2 సారడవలస 3 డేంజర్ వలస 4 పెదకోనెల 5 నాయుడు వలస. జీనబాడు పంచాయతీ, 1 వలసల గరువు 2 చెరుకు బిల్లి 3 బెంబి. పిన కోట పంచాయతీ, 1 చల్లగడ్డ లంగుపర్తి పంచాయతీ 1 మళ్లీ పాడు 2 నేల పాలెం 3 ఓనకొండ కొండిబ పంచాయితీ, 1దుంబరి వలస 2రంజని వలస. 3 బలియాగుడ మొదలైన పంచాయతీలకు ప్రతిపాదనలు పంపించడం అయింది ఈ గ్రామాలకు అతి త్వరలో రోడ్లు మంజూరు చేస్తామని ఎపీడీ గారు తెలియజేసి ఉన్నారు మరిన్ని పంచాయతీలకు ప్రతిపాదన కొరకై ఆయా పంచాయితీ సర్పంచులు రోడ్డు లేని గ్రామాల పేర్లు ఇచ్చినట్లయితే ప్రతిపాదనలు పంపించుటకు ఏర్పాటు చేస్తామని ఎంపీపీ తడబారికి మిత్రులు గారు తెలియజేసి ఉన్నారు,

# పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి

- సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి
- పశుపక్ష్యాదులు కోసం నీరు ఏర్పాటు చేయ్యాలి
- డాక్టర్ శశిప్రభ, సిఇఒ, సిఫా ట్రస్ట్



**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా కోటవురట్లలోని తమ కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ప్రతినిధి జె. రాజేశ్వరి తో శిక్షణ ఇప్పించిన అనంతరం నిర్వహించిన సమావేసంలో ఆమె మాట్లాడారు. పచ్చదనం పెంపొందించేందుకు 2006 నుండి 10వేల మందికి హరిత రాయబారులు (గ్రీన్ అంబా సిడర్స్) లకు శిక్షణ ఇచ్చిన తమ సంస్థ నిరంతరం పర్యావరణ, జీవావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తుంది అన్నారు. ధాన్యం కంకులు కుచ్చులు తోరణాలు తయారీ విధానం మీద ప్రతీ సంవత్సరం శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అన్నారు. తమ రైతులు, ఆదివాసీలు తమ జీవనంలో భాగంగా పశుపక్ష్యాదులకు నీరు ఏర్పాటు చేస్తున్నారని వివ రించారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశినీ కాపాడుకోవాలని కోరారు. ధాన్యం కంకులు కుచ్చులు చెట్ల కు పురుకూసతో కట్టి వేలాడ తీయడం, నీటి పాత్రలు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరికీ ఆనందంగా ఆనందం కల్పించె అంశం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పశు పక్ష్యాదులకు నీరు అందు బాటులో ఉంచాలి అని కోరారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది లోవకుమారి, రాజ్యలక్ష్మి, రామలక్ష్మి, సిందిరి కుమారి, మణి కాంతేశ్వరి, స్వప్న, నర్సింగ్, మూర్తి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిజేతగా టీమిండియా

– జై భీమ్ యూత్ అభినందనలు



**వేపాడ, మార్చి 09 (నేటి మనదేశమ్) :** భారత క్రికెట్ జట్టు మరోసారి ప్రపంచ వేదికపై తన ప్రతిభను చాటుకుంది. 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి 256 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. ఈ విజయంతో దేశంలోని 140 కోట్ల భారతీయులకు గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా వేపాడలో జై భీమ్ యూత్ సభ్యులు టీమిండియా విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాత్రి ప్రత్యేకంగా స్క్రీన్ ప్రోజెక్టర్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలందరూ కలిసి మ్యాచ్‌ను వీక్షించారు. చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా మ్యాచ్‌ను తిలకిస్తూ భారత్ విజయాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. టీమిండియా విజయం సాధించిన వెంటనే యువకులు బాణాసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు.

ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు భారత జట్టుకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే లలిత కుమారి







**కొత్తవలస, మార్చి 09 నేటి మనదేశం ప్రతినిధి :** శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్.కోట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14-15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూం) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ ముప్పును నివారించడంలో ఈ టీకా రక్షణ కవచంలా పనిచేస్తుందని,బాలికల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కోట్లాది రూపాయలు విసించి చేస్తున్న ఈ ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బాలికకు అందే టట్టు చూడాలని ,ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి ఈ టీకా ఎంతో దోహదపడు తుందని14 సంవత్స రాలు పైబడిన బాలికలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని, తల్లిదండ్రులు మరియు ప్రజలు ఈ విషయంలో అవగాహన పెంచు కోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ రహిత భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ఆమె కోరుతూ వ్యాక్సినేషన్ ప్రక్రియను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొట్యాడ ఈశ్వర రావు, జనసేన నాయకులు ఫిరోజ్, పవన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు,

## మహిళలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలి

డాక్టర్ లగుడు గోవిందరావు





**విశాఖపట్నం, నేటి మన దేశమ్ ప్రతినిధి, మార్చి 09 :** సమాజంలో మహిళలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని, మహిళలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని లగుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లగుడు గోవింద రావు పేర్కొన్నారు. లగుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లగుడు గోవిందరావు ఆధ్వ ర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా విశాఖ పట్నం లాసన్స్ బే కోలనీలో గల వృద్ధా శ్రమంలో వృద్ధులను దుస్సా లువతో సత్కరించి చీరలు, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నాయకులు పెదిరెడ్ల సత్యం, శ్రీనివాస్, అబ్రహం సుమంత్ తది తరులు పాల్గొని వృద్ధులను సత్కరించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు 05 అర్జీలు

**భీమునిపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** భీమిలి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు 05 అర్జీలు వచ్చాయని జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు.పట్టణ ప్రణాళిక విభాగానికి-02 ఇంజనీరింగ్ విభాగానికి - 01 ప్రజారోగ్య విభాగానికి-01 రెవెన్యూ విభాగానికి - 01 తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలియజేశారు

# చాక్లెట్స్‌పై చేదు కబురు

## డార్క్ చాక్లెట్ బార్స్ సహా పలు ప్రొడక్ట్స్‌లో హానికారక మెటల్స్




వాతావరణ కాలుష్యం అటుంచి ఏం తినాలన్నా కల్తీమయమవుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. పిల్లలు ఇష్టంగా తినే చాక్లెట్స్‌లోనూ ప్రమాదకర పదార్థాలున్నాయని తాజా సర్వేబాంబు పేల్చింది.

న్యూఢిల్లీ : బయటకు అడుగుపెడితే వాతావరణ కాలుష్యం కోరలు చాస్తుంటే ఇక ఏం తినాలన్నా ఆహారం కల్తీమయమవుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. పిల్లలు ఇష్టంగా తినే చాక్లెట్స్‌లోనూ ప్రమాదకర పదార్థాలున్నాయని తాజా సర్వే బాంబు పేల్చింది. డార్క్ చాక్లెట్ బార్ సహా పలు చాక్లెట్స్‌లో మెటల్ కంటెంట్ అధికంగా ఉంటోందని వెల్లడైంది. లీడ్, కాడ్మియం వంటి పదార్థాలు వీటిలో ఉన్నాయని, దీర్ఘకాలం వీటిని వాడితే తీవ్ర అనారోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇక కేవలం మిల్క్ చాక్లెట్ బార్స్‌లోనే అధికంగా లోహాలు లేవని వెల్లడైంది. తాము పరీక్షించిన చాక్లెట్ ఉత్పత్తుల్లో మూడింట ఓ వంతు చాక్లెట్స్‌లో లీడ్, కాడ్మియమ్ లెవెల్స్ ఆందోళనకరంగా ఉన్నాయని గుర్తించామని లాభాపేక్ష లేని వినియోగదారుల సలహా మండలి కన్స్యూమర్ రిపోర్ట్స్ పరిశోధన తెలిపింది. అమెరికాలో అతిపెద్ద చాక్లెట్ తయారీ కంపెనీ హెర్షీని తమ ఉత్పత్తుల్లో ఈ హెవీ మెటల్స్ వాడకాన్ని తగ్గించాలని సంస్థ కోరింది.

# కరివేపాకుతో బిపి కంట్రోల్



రోజూ కూరల్లో రుచికి, సువాసన కోసం వేసుకునే కరివేపాకు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా కరివేపాకు వల్ల బిపి కంట్రోల్ అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

- కరివేపాకులో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే కరివేపాకును తీసిపారే యకుండా తింటే మంచిది.
- కూరల్లో మాత్రమే కాకుండా.. కరివేపాకు టీని తయారుచేసుకని తాగినా ఆరోగ్యానికి మంచిదే. లేదా ఎండిన కరివేపాకులను వేడినీటిలో ఉడికించి ఆ నీటిని వడగట్టి తాగితే బిపి కంట్రోల్ అవుతుంది.
- కరివేపాకు చట్నీ లేదా కరివేపాకు పొడిని రెగ్యులర్‌గా అన్నంలో వేసుకుని తింటే బిపి కంట్రోల్ అవుతుంది.

# అల్పాహారం 8 గంటల్లోపే



ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్తమయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనో న్యూటిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.

## రాత్రిపూట పెరుగు తింటున్నారా?

# ప్రమాదమే!




రాత్రిపూట భోజనంలో పెరుగు తీసుకుంటున్నారా? అయితే ప్రమాదమే అంటున్నారు వైద్యులు. పెరుగు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. పెరుగులో కాల్షియం ఉంటుంది. దీన్ని రోజూ తీసుకుంటే ఎముకల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలున్న పెరుగును అజీర్తి సమ్యలున్నవారు రాత్రిపూట తినకుండా ఉంటేనే మంచిది అని వైద్యులు సలహా ఇస్తున్నారు. అయితే మరి ఏ సమయాల్లో పెరుగు తినాలి అని సందేహిస్తున్నారా? ఉదయం లేదా మధ్యాహ్నం వేళల్లో పెరుగు తింటే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు.

- మూత్రపిండాల సమస్యలున్నవారు, అధిక బరువుతో బాధపడేవారు పెరుగును మితంగా తీసుకోవాలి. అలాగే పాలతో తయారుచేసే పదార్థాలను తింటే అలెర్జీ సమస్యలు వస్తుంటే.. వారు తప్పనిసరిగా పెరుగు తినకుండా ఉంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# లవంగ టీతో ఈ సమస్యలకు చెక్!






వాతావరణం కాస్త చల్లబడితే కొందరు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ముఖ్యంగా కఫం పట్టి జలుబు, దగ్గ వంటి రుగ్మతలు చుట్టు ముడతాయి. అలాంటి వాటికి లవంగ టీతో చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. లవంగాలు, చిన్న అల్లంముక్క, దాల్చిన చెక్క తీసుకుని రెండు కప్పుల నీళ్లు పోసి బాగా మరిగించి తర్వాత వడకట్టాలి. ఆ నీరు గోరువెచ్చగా మారిన తర్వాత అర చెంచా తేనే కలిపి తీసుకుంటే కఫం నుంచి ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు.

### డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే..?!

ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలు వణికిస్తున్నాయి. పిల్లల నుండి పెద్దల వరకు డెంగ్యూ బారిన పడి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. డెంగ్యూ జ్వరం ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీనివల్ల పరిస్థితి మరింత తీవ్రతరమై ప్రమాదకరమవుతుంది. అయితే తగు జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంది. మరి ఏ ఆహారాలు తీసుకుంటే త్వరగా కోలుకుంటారో తెలుసుకుందామా..!

**ఐరన్ రిచ్ ఫుడ్స్ :** డెంగ్యూ జ్వర పీడితులు ముందుగా ఐరన్ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తీసుకోవాలి. మాంసం, చేపలు, బీన్స్, ఆకుకూరలు, పప్పులు, ఖర్జూరం మొదలైన వాటిలో ఈ ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఈ రకమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే మంచిది.

**విటమిన్ సి :** విటమిన్ సి పుష్కలంగా ఉండే సిట్రస్ ఫ్రూట్స్, కివీ, బెర్రీలు, బ్రకోలీ, టమాటాలు వంటి వాటిని ఎక్కువగా తీసుకుంటే డెంగ్యూ నుండి త్వరగా బయటపడటానికి సహాయపడతాయి.

విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లను వేగంగా ఎదుర్కోవడానికి కూడా సహాయపడుతుంది. ఇవే కాకుండా ప్రోటీన్ ఆహారాలు, తృణ ధాన్యాలు తీసుకుంటే డెంగ్యూ నుంచి త్వరగా కోలుకుంటారు.




# ఈ ఆకులో ఇన్నున్నాయా..!



బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇది పేరుకు బిర్యానీ ఆకే అయినా.. కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయ్.. ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ!


# కోడి పెట్టని గుడ్డు



మనలో కొందరు పూర్తి శాకాహారులుంటారు. చేపలు, మాంసాలే కాదు పశువుల నుంచి వచ్చిన పాలు, గుడ్లు కూడా తీసుకోరు. అలాంటి వారి కోసం వేగన్ చికెన్, మటన్‌లు వచ్చాయి. ఇప్పుడు కొత్తగా 'వేగన్ ఎగ్' కూడా వచ్చేసింది.

పప్పులు, పనీర్, సుగంధ ద్రవ్యాలతో తయారయ్యే ఈ రకమైన గుడ్లు అచ్చం కోడిగుడ్లలానే ఉంటాయి. అసలైన గుడ్లను, వీటిని కలిపి ఉంచితే తేడా బొత్తిగా కనిపెట్టలేం. ఇంతకీ ఈ కృత్రిమ గుడ్డును ఎలా చేస్తారంటే.. శనగపప్పును గ్రైండ్ చేసి పెరీపెరీ మసాలా, మ్యాగీ మసాలా, కొద్దిగా నూనె, కొన్ని నీళ్లు, కాస్త పసుపు కలిపిన మిశ్రమంతో గుడ్డు లోపల ఉండే పచ్చ సొనను చేస్తారు. మళ్లై కోవాలో మొక్కజొన్న పిండి, రాక్ సాల్ట్ వేసి బాగా కలిపి.. తెల్ల భాగం చేసి, మధ్యలో శనగపప్పుతో చేసిన మిశ్రమాన్ని ఉంచి.. గుడ్డు ఆకృతి ఇస్తారు. ఈ కృత్రిమ గుడ్డును ఉడకబెట్టడానికి రాక్‌సాల్ట్ నీళ్లే ఉపయోగించాలి. ఇది సరిగ్గా ఐదు నిమిషాల్లో ఉడికిపోతుంది. రుచికీ, పోషకాలకూ కూడా సాధారణ గుడ్డుతో సమానమే అంటున్నారు. బాగుంది కదూ! నవంబరు 1 'ప్రపంచ వేగాన్ దినోత్సవం'. ఈ సందర్భంగా అచ్చమైన శాకాహారం తినాలనుకుంటే.. కోడితో సంబంధం లేని ఈ గుడ్డు చేసి చూడండి!

# షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ మరింత రుచిగా..



మా అబ్బాయికి షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ అంటే చాలా ఇష్టం. దీన్ని హోటల్ పద్ధతిలో రుచిగా చేయడం ఎలా?

షెజ్వాన్ ఫ్రైడ్ రైస్‌కి బాస్మతి బియ్యం బాగుంటాయి. సమయానికి బాస్మతి లేకుంటే.. సోనా మసూరి లేదా చిట్టి ముత్యాలు (జాస్మిన్ రైస్) లాంటి నాణ్యమైన బియ్యం వాడండి.

ఎసరు మరుగుతున్నప్పుడు నానబెట్టిన బియ్యం, కొంచెం ఉప్పు వేసి, 80% ఉడికించి, నీరు వార్చేస్తే మెత్తపడదు. ఆ అన్నాన్ని నూనె రాసిన పళ్లెంలో లేదా జల్లెడలో వేసి ఆరబెడితే పొడిపొడిగా ఉంటుంది. అన్నంలో కలిపే షెజ్వాన్ సాస్ రుచి.. మీరు తీసుకున్న మిరపకాయల నాణ్యత మీద ఆధారపడి ఉంటుంది. కనుక సాస్ ఇంట్లో తయారుచేస్తున్నట్లయితే.. దానికి అవసరమైనవన్నీ మేలైనవి ఉపయోగించండి. మార్కెట్లో దొరికేవి.. ఆయా బ్రాండ్స్‌ను బట్టి రుచిలో తేడాలుంటాయి. మీకు నచ్చిన బ్రాండ్ గుర్తుంచుకుని.. ఎప్పుడూ అదే వాడండి. చైనీస్ వంటకాలు ఏవైనా సరే.. హై ఫ్లేం మీద.. మధ్యమధ్యలో ఎగరేస్తూ చేసుకుంటేనే మంచి ఘుమాయింపుతో.. చాలా రుచిగా ఉంటాయి.

షెజ్వాన్ రైస్‌లో అనాస పువ్వు పొడి తప్పకుండా వేయాలి. దీని వల్ల మంచి సువాసన, గొప్ప రుచి వస్తాయి. కూరగాయలను కూడా హై ఫ్లేమ్ మీదే వేయించాలి.

70% వేగితే చాలు. అంతకంటే ఉడికితే రుచి తగ్గిపోతుంది. దించే ముందు చిటికెడు పంచదార వేస్తే అదనపు రుచి వస్తుంది.

# నూనె మరకలు మాయమిక!




వంట చేయడం కంటే పొయ్యి గట్టు, వంటింటి గోడలను శుభ్రం చేసుకోవడం చాలా కష్టం. జిడ్డు పేరుకుపోయి ఒక పట్టాన వదలవు. ఈ బాధ నుంచి బయటపడేస్తుంది వాటర్, ఆయిల్ ప్రూఫ్ వాల్ పేపర్. చమురు పట్టే ప్రాంతాల్లో ఈ షీట్‌ను అంటిస్తే సరి.. గోడలూ, గట్టూ ఎంచక్కా నీట్‌గా ఉంటాయి. భోజనాల బల్ల మీద కూడా అతికించవచ్చు. నీటిని పీల్చుకోదు, దుమ్ము, తేమల బాధ ఉండదు. ఈ షీట్‌ను అంటించడం, తుడవటం, తీసేయడం– అన్నీ తేలికే. ఇది పల్చగా ఉంటుంది కనుక అతుకు పెట్టినట్లు కూడా ఉండదు.

# ఇంట్లోనే పనీర్ చేసుకుందాం..




మనలో చాలామందికి పనీర్‌ను కొనుక్కోవడం అలవాటు. నిజానికి పనీర్‌ను ఇంట్లోనే తేలిగ్గా చేయొచ్చు. ఎలాగంటే.. రెండు లీటర్ల పాలను మధ్యమధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. పాలు చిక్కబడ్డాక రెండు చెంచాల నిమ్మరసం వేయాలి. నిమిషంలో పాలు విరిగిపోతాయి. అందులో కాస్త ఉప్పు వేసి.. వడకట్టాలి. నీళ్లన్నీ పోగా.. పెరుగులా మిగిలిన పదార్థాన్ని వస్త్రంలో వేసి చతురస్రాకారం వచ్చేలా సర్ది.. దాని మీద బరువైన వస్తువును ఉంచితే కొద్దిసేపటికి గట్టిపడుతుంది. దాన్ని ముక్కలుగా కట్ చేసి.. ఫ్రిజ్‌లో భద్రపరిస్తే సరిపోతుంది. ఇంట్లో తయారైన ఈ పనీర్‌లో రసాయనాలు ఉండవు కనుక ఎంతో ఆరోగ్యకరం. డబ్బు కూడా ఆదా చేసినట్లవుతుంది.

# ఇంట్లోనే పాప్‌కార్న్!



సినిమాకి వెళ్లామంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే! లేదంటే.. ఏదో వెలితిగా, చప్పగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే.. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు, సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి.. ఘుమఘుమలాడే వేడివేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

# సెలబ్రేషన్స్ రెస్టారెంట్ బ్రాంచ్‌లపై ఐటి పంజా




**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ చైన్ 'సెలబ్రేషన్స్'పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆదివారం ఉదయం పంజా విసిరారు. పన్ను ఎగవేత ఆరోపణల నేపథ్యంలో నగరంలోని నాలుగు ప్రధాన కేంద్రాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించడం వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రారంభ మైన ఈ సోదాలు రాత్రి వరకూ కొన సాగుతున్నాయి. ఐటి శాఖకు చెందిన ప్రత్యేక బృందాలు సెలబ్రేషన్స్ రెస్టారెంట్‌కు చెందిన అక్కయ్యపాలెం, మధుర వాడ, ఎన్ఎడి జంక్షన్, పెందుర్తి బ్రాంచిల్లో తనిఖీలు చేపట్టాయి. కేవలం భౌతిక రికార్డులే కాకుండా, రెస్టారెంట్ ఉపయోగిస్తున్న బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, ఒక ప్రత్యేక యాప్ సర్వర్‌ను అధి కారులు క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. భారీ మొత్తంలో ఫుడ్ డెలివరీలు, సేల్స్ జరుగు తున్నప్పటికీ వాటికి సంబంధించిన డిజిటల్ డేటాను రికార్డుల నుంచి ఉద్దేశ పూర్వకంగా తొలగించినట్లు అధికారులు గుర్తించారు. కస్టమర్లు ఆన్‌లైన్ ద్వారా చేసిన చెల్లింపుల లెక్కలు చూపిస్తూ, నేరుగా నగదు రూపంలో ఇచ్చిన ఆదాయాన్ని లెక్కల్లో చూప కుండా పక్కదారి పట్టించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# మీ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్




**అమరావతి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియో గించుకోవాలని సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసేలా బ్రాండ్ రూప కల్పన జరగాలన్నారు. మీ బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుందని, నూతనంగా రూపొందించిన స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత తనదేనని చెప్పారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో ఆయన మాట్లాడారు. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యమని, మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారని చెప్పారు. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలదని, అందుకు అవసరమైన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యతతోపాటు ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ప్రకటించారు. ప్రతి ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది తన ఆకాంక్షగా చెప్పారు. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తామని, మహిళాభ్యున్నతి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించామని తెలిపారు. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలని, అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పి4 విధానం తీసుకొచ్చామని చెప్పారు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారు చేశారని, మహిళలకు రక్షణ కరవైందని అన్నారు. ఇకపై ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయని విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నామని అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సభకు ముందు అధిక ఉత్పత్తులు సాధించిన ఐదుగురు మహిళ లను సిఎం సన్మానించారు. స్టాళ్ల పరిశీలించిన సిఎం మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులపై పరేడ్ గ్రౌండ్సులో స్టాళ్లను ఏర్పాటు చేయగా వాటిని సిఎం చంద్రబాబు పరిశీలించారు. చేతితో నేసిన చీరలు, తోలుబొమ్మలు, గుర్రపుడెక్కతో రూపొందించిన బుట్టలు, మిల్లెట్ ఉత్పత్తులతో స్టాళ్లను పరిశీలించి మహిళలను అభినందించారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ ఏ విధంగా ఉంటుంది.. ఏమైనా ఇబ్బందులు ఉంటున్నాయా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలి.. అని మహిళలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన శిక్షణతో పులివెందులలో మిల్లెట్ టిఫిన్స్, బిస్కట్లు వంటి ఆహార ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు ప్రమీల అనే మహిళ సిఎంకు తెలిపారు. వినియోగదారుల ఆరోగ్యం ఎలా ఉంటుందోననే అంశం పైనా అడిగి తెలుసుకోవాలని ప్రమీలకు సిఎం సూచించారు. ఏజెన్సీ మండలాల్లో నేచురల్ ఫార్మింగ్ ద్వారా చెర్రీ టమాట, స్ట్రాబెర్రీ వంటి తోటలకు సంబంధించిన స్టాల్‌ను ఆయన ఆసక్తిగా తిలకించారు. శిక్షణ తీసుకుని పెరటికోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్న మహిళ ఏర్పాటు చేసిన స్టాల్‌ను, శక్తి టీం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. ఆత్మహత్య చేసుకోబోతోన్న తన ప్రాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి టీం సభ్యులు కాపాడారని శిరీష అనే మహిళ వివరించారు. తనకిప్పుడు మెగా డీఎస్సీలో టీచర్ ఉద్యోగం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆరేళ్ల చిన్నారి నాన్ చాక్ ప్రదర్శనను తిలకించి ముఖ్యమంత్రి అభినం దించారు. స్టాళ్లను ఏర్పాటు చేసిన మహిళల విజ్ఞప్తితో మహిళా దినోత్సవం సంద ర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభలో మంత్రులు కందుల దుర్గేష్, ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తదితరులు ప్రసంగించారు.

# విరబూసిన కాఫీ పూలు



**చింతపల్లి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మన్యం కాఫీ తోటలు పూల పరిమళాలతో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చి ప్రారంభంలోనే కాఫీ తోటలు పూతకొచ్చాయి. చిన్నగెడ్డ, రౌరింతాడ, పెద్దగెడ్డ, లంబసింగి, జీకేవీధి ప్రాంతంలో కాఫీ తోటలు విరబూశాయి. సాధారణంగా మార్చి మొదటి పక్షంలో తొలకరి వర్షాలు కురుస్తాయి. దీంతో రెండో పక్షంలో కాఫీ తోటలు పూతకు వస్తాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 24, 25 తేదీల్లో చింతపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రెండు రోజుల్లో 48.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమో దైంది. దీంతో నెలాఖరుకు కాఫీ తోటల్లో మొగ్గలు తొడిగాయి. ప్రస్తుతం పచ్చని మొక్కల్లో శ్వేత వర్ణపుష్పాలు ఆకర్షణీయంగా కనివి స్తున్నాయి. కాఫీ పూలు సన్నజాజుల మాదిరిగా సువాసనలు వెదజల్లు తున్నాయి. దీంతో చింతపల్లి– నర్సీపట్నం, జీకేవీధి– చింతపల్లి, పెదవలస మార్గంలో ప్రయాణించే వారు, పర్యాటకులు కాఫీ పూల సువాసనలను ఆస్వాదిస్తూ ఫొటోలు తీసు కునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముందు గానే పూత రావడం వల్ల ఈ నెలలో రెండు, మూడు మంచి వర్షాలు కురిస్తే కాఫీ దిగుబడి ఆశా జనకంగా ఉంటుందని, ఎండ తీవ్రత అధికంగా ఉంటే పూత మాడిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఉద్యాన శాస్త్రవేత్త చెట్టి బిందు తెలిపారు.

# మహిళగా పుట్టినందుకు గర్వపడాలి: కలెక్టర్ సిరి



**కర్నూలు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మహిళగా పుట్టినందుకు మనమందరం గర్వపడాలని కలెక్టర్ డా.ఏ. సిరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సున యన ఆడిటోరియంలో మహిళా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ బ్యాంకు లింకేజ్ కింద సుమారు 1.30లక్షల మంది మహి ళలకు రూ.1,200 కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఇతర పథకాలైన సీఐఎఫ్, వీజీఎఫ్, వీఆర్ఎఫ్, పీఎంఈజీపీ వంటి పథకాల ద్వారా వేలాది మంది మహిళలకు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యా యన్నారు. మెప్మాకి సంబం ధించి 4502 స్వయం సహాయక బృంద సభ్యులకు రూ.613 కోట్లతో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోం దన్నారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ సావిత్రీ, వడ్డెర సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రిక, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి, బొందిల్ల కార్పొరే షన్ చైర్మన్ విక్రమ్‌సింగ్, ఓర్వకల్లు విజయభారతి, డీఆర్‌డీఏపీడీ రమణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే హక్కుల సాధన




**గుంటూరు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** హక్కుల సాధనకు, వాటి పరిరక్షణ అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తినిస్తుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రమాదేవి అన్నారు. లక్షలాది మంది శ్రామిక మహిళలు ఐక్యంగా హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఐద్వా, యుటిఎఫ్, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్ నుండి బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం వరకు మహిళలు, ఉద్యోగినులు, కార్మికులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళలపై హింసను అరికట్టాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రదర్శనలో కాజా గ్రామానికి చెందిన చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. చిన్నారులు, మహిళలు అభ్యుదయ గీతాలకు నత్యాలు ప్రదర్శించారు. అనంతరం యుటిఎఫ్ హాల్లో ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.పద్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులు, ఉపాధి అవకాశాలను ఏ మాత్రమూ పట్టించుకోకుండా ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనాలని సిఎం చంద్రబాబు పిలుపునివ్వటం సరికాదన్నారు. కేవలం రూ.25వేల ప్రోత్సాహంతో పిల్లల పెంపకం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. పెట్టుబడిదారులకు కారుచౌకగా కార్మిక వర్గాన్ని అందించటానికే అధిక జనాభాను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా మహిళలపై తీవ్రమైన దాడి జరుగుతోందని, మహిళల గౌరవాన్ని కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా జోకులు, స్కిట్‌లు ఉండటం బాధాకరమని అన్నారు. ఇంటి పనులు, పిల్లల పెంపకం, స్త్రీ, పురుషుల ఇద్దరి బాధ్యతగా భావించాలన్నారు. మహిళలు వంటింటి నుండి బయటకు వస్తేనే విముక్తి అని రాజారామోహన్‌రా చెప్పిన మాటలను సోషలిస్టు రష్యాలో లెనిన్ ఆచరణలో చేసి చూపించాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు దాదాపు 56 లక్షల మంది ఉన్నారని, వారంతా ఐక్యంగా ఉండాలని పిలుపునచ్చారు. జెవివి సమత విభాగం రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మహి ళలు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటూ పాల్గొన్నారని, వేలాది మంది ప్రాణాలు అర్పించా రన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన సంస్కరణ ఉద్యమాలు మహిళల అభివృద్ధికి బాటలు వేశాయన్నారు. సమాజంలో పెరుగుతున్న మూఢవిశ్వాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ దృక్పదాన్ని పెంచటానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎమ్‌డి.షకీలాబేగం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మద్యం ప్రభావంతో మహిళలపై చిన్నారులపై దాడులు పెరుగు తున్నాయన్నారు. స్త్రీ, పురుష సమానత్వాన్ని పిల్లలకు చిన్న వయస్సు నుండే అలవర్చాలన్నారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందని, దానిని అరికడితేనే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమని చెప్పారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ జి.రమణ మాట్లాడుతూ ఉత్పత్తి రంగంలో స్త్రీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నా ఇంటిలో, పని ప్రదేశాల్లో తగిన గౌరవం, విలువ దక్కట్లేదని ఆవేదన వెలిబుచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలకు తగిన రక్షణ ఉండట్లేదన్నారు. మహిళలపై పనిభారం పెంచుతున్న లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసకుమారి, ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నమ్మ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.అనురాధ ప్రసంగించారు.

# ఏవోబీలో ఒడిశాలోకి ఏపీ పోలీస్ వెళ్లే అవకాశం



**సాలూరు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** ఏవోబీలో గంజాయి నిర్మూలనకు ఇకపై ఏపీ, ఒడిశా పోలీసులు సంయుక్త కార్యచరణతో ముందుకు వెళ్లనున్నారు. ఇటీవల ఇరు రాష్ట్రాల పోలీస్ ఉన్న తాధికారులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. గంజాయి నియంత్రణ విషయంలో ఏపీ పోలీసులకు ఒడిశా పోలీసులు పూర్తిగా సహకరించనున్నారు. గతంలో మావోయిస్టుల కట్టడికి ఏపీ పోలీసులు సరిహద్దు దాటి ఒడిశాలోకి వెళ్లినట్టే.. ఇకపై గంజాయి సమాచారం తెలిస్తే గీత దాటనున్నారు. ఒడిశా పోలీసులు సైతం వచ్చి ఏపీలోకి వచ్చి చర్యలు తీసుకునే వెసులుబాటు కలిగింది.

**ఆ నివేదిక ప్రకారం చూస్తే.. : –** వాస్తవంగా ఏవోబీలోనే అత్యధికంగా గంజాయి సాగవుతుండగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలావరకు కట్టడి చేసింది. అయితే 2020 నుంచి నవంబరు 2025 వరకు దేశంలో 38.29 లక్షల కిలోల గంజాయి పట్టుబడగా.. అందులో 40 శాతం ఒడిశా, ఏపీలో స్వా??ధీనం చేసుకున్నట్లు ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వశాఖ పార్లమెంట్‌కు అందించిన నివేదిక ప్రకారం తెలుస్తోంది. మొత్తంగా గంజాయి విషయంలో ఒడిశా, ఏపీ రాష్ట్రాలు ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉన్నాయి.– గతేడాది ఒడిశాలో గంజాయి కేసులు అధికంగా నమోదయ్యాయి. ఏపీలో మాత్రం సీసీ కెమెరాలు వినియోగించడం, డ్రోన్లుతో పరిశీలన, చెక్‌పోస్టులు, ఈగల్ టీంలు ఏర్పాటుతో దాదాపు తగ్గుముఖం పట్టాయని కేంద్రహోంవ ంత్రిత్వశాఖ తన నివేదికలో వెల్లడించింది.– ఒడిశాలో ఇప్పటికీ మల్కనగిరి, కోరాపుట్, రాయగడ తదితర జిల్లాలో శీలావతి, రాజహంస, తాళపత్ర రకాలు వంటి నాణ్యమైన గంజాయి సాగవుతున్నట్టు పోలీసులు భావిస్తున్నారు. మారుమూల అడవుల్లో ఇది సాగవుతుండడంతో పాటు ఏపీ మీదుగా హరియాణ, పంజాబ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ఏపీలో గంజాయి సాగు నియంత్రించినా ఒడిశా నుంచి రవాణా తలనొప్పి వ్యవహారంగా మారింది.

**ఒడిశాలోనే అధికం.. :** ఏవోబీలో ఒడిశా రాష్ట్రం పాడువా పరిధి జోలాపుట్ రిజర్వాయర్‌లోని ఓ ద్వీపంపై ఇటీవల ఒడిశా పోలీసులు దాడి చేసి రూ.200 కోట్ల విలువైన ద్రవ గంజాయి (హ్యాషిష్ ఆయిల్), మరో రూ. 5 కోట్ల ముడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇలా ఒడిశాలో సాగు అధికంగా ఉండడంతో గంజాయి నిర్మూలనకు ఒడిశా పోలీసులు సైతం ఏపీ సహకారం కోరారు. దీంతో సమాచార మార్పిడి, ప్రస్తుత పరిస్థితులు, ఉమ్మడి ఆపరేషన్లకు సంయుక్త కార్యాచరణ చేయనున్నారు. సాలూరు సర్కిల్‌లో అధికంగా ఒడిశా సరిహద్దు ప్రాంతం ఉండడంతో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సాలూరు రూరల్ సర్కిల్ సీఐ పి. రామకృష్ణ తెలిపారు.

# మహిళా సంక్షేమంతో దేశం సుభిక్షం



**భీమవరం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మహిళల సంక్షేమంతోనే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షంగా ఉంటుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు అన్నారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటో రియంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్య క్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏ పథకం ప్రారంభించిన మహిళలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన తెలిపారు. మహిళలు సామాజిక, ఆర్థిక పురోగతి సాధించడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మహిళల రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్, 181, 1098 హెల్ప్‌లైన్‌లు 24 గంటలు సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు 2025--26లో రూ.805.89 కోట్లు బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, రికవరీ రేటు 99.89శాతం ఉండడం మహిళల క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా కూడా మహిళ లకు ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతి షైనీ, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత స్త్రీల హక్కులు, ప్రభుత్వాలు చేపడు తున్న కార్యక్రమాలు వివరించారు. సెర్ప్, మెప్మా సంస్థల ఆర్థిక ప్రోత్సాహంతో వివిధ వ్యాపారాలు, యూనిట్ల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధించిన పారిశ్రామికవేత్తలను కలెక్టర్ జ్ఞాపికలతో సత్కరించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ డి.లక్ష్మి డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, సీపీవో కె.శివపార్వతి, డీఎస్‌వో ఎన్.సరోజ పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, డీఈవో ఇ.నారాయణ, మెప్మా పీడీ హెప్సిబా, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మంత్రి నిమ్మల సత్కారం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు కార్యాల యంలో ఆదివారం పలువురు మహిళను సత్కరించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి నిమ్మల తెలిపారు.

# అమెరికాపై కనకవర్షం..
# వెనెజువెలా నుంచి రూ.923 కోట్ల విలువైన బంగారం



అమెరికాపై కనకవర్షం కురుస్తోంది. వెనెజువెలా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ.923 కోట్లు) విలువైన బంగారం యూఎస్‌కు వచ్చింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య హోం మంత్రి డగ్ బర్గమ్ ధ్రువీకరించారు. "శుక్రవారం ఆ బంగారం వచ్చింది. ఇంకా ఆ దేశంలో 500 బిలియన్ డాలర్ల విలువైన బంగారం వనరులు ఉన్నాయి" అని వెల్లడించారు. వెనెజువెలా ప్రభుత్వ ఆధ్వర్యంలోని బంగారం మైనింగ్ కంపెనీ మినర్వెన్‌తో లావాదేవీలకు అనుమతిస్తూ అమెరికా ఇప్పటికే లైసెన్స్ జారీ చేసింది. ఆ సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టింది. ఇటీవల వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌తో బర్గమ్ భేటీ అయ్యారు. అలాగే అమెరికా మైనింగ్, మినరల్ కంపెనీలతోనూ చర్చలు జరిపారు. ఈ పరిణామాల తర్వాతే మంత్రి స్పందన వచ్చింది. ఖనిజ సంపన్న ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలకు భద్రత కల్పిస్తామని డెల్సీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో గెరిల్లా దళాలు, ఇతర వర్గాలు చురుగ్గా ఉంటాయి. ఎఇక, తాజా లైసెన్స్ కింద ఉత్తరకొరియా, రష్యా, ఇరాన్, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలతో మినర్వెన్ ఒప్పందాలు చేసుకోవడంపై నిషేధం ఉంది. ఎ

వెనెజువెలాలో సమృద్ధిగా ఉన్న కీలక ఖనిజాలపై చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేలా ట్రంప్ యంత్రాంగం ఈ చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ అక్రమ రవాణా పేరు చెప్పి ఆ దేశ నాయకుడు నికొలస్ మదురోను అమెరికా బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. దీనివెనక ప్రధాన ఉద్దేశం చైనాను ఈ దేశాలకు దూరం పెట్టడమే. లాటిన్ అమెరికా దేశాల్లో డ్రాగన్ ప్రాబల్యం క్రమంగా పెరుగుతూ వస్తోంది.

అది అగ్రరాజ్యాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది. దాంతో ఆయా దేశాల్లో వనరులను నియంత్రణలోకి తెచ్చుకునేందుకు తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే పనిలో ఉంది.

## 7 గంటలపాటు ప్రయాణించి వెనక్కి మళ్లిన ఇండిగో విమానం



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఢిల్లీ నుంచి మాంచెస్టర్ కు బయలుదేరిన ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. ఇథియోపియా సరిహద్దులో ప్రవేశిస్తున్న సమయంలో గగనతల ఆంక్షల కారణంగా ఏడు గంటల పాటు ప్రయాణించిన విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. ఇండిగో తెలిపిన వివరాల మేరకు .... తమ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయల్దేరింది. పశ్చిమాసియాలో పలు దేశాల గగనతలాలు మూసి ఉండడంతో.. మరోమార్గంలో గల్ఫ్ ఆఫ్ అడెన్, ఆఫ్రికా మీదుగా ఏడు గంటలపాటు ప్రయాణించి ఇథియోపియా సరిహద్దుకు చేరుకుంది. మరో నాలుగు గంటల్లో మాంచెస్టర్ చేరుకోవాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఇథియోపియా ప్రభుత్వం గగనతల ఆంక్షలు విధించింది. దీంతో విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చింది. ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించే అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు విమానయాన సంస్థ అధికారులు వెల్లడించారు.

## బ్రిటన్‌లో టెలిసర్జరీ క్లినికల్ సేవ ప్రారంభం



లండన్: బ్రిటన్‌లో తొలి టెలిసర్జరీ క్లినికల్ సేవ విజయవంతంగా ప్రారంభమైంది. లండన్‌లో నిపుణులైన వైద్యులు దీనిద్వారా జిబ్రాల్టర్‌లో ఉన్న రోగులకు దూర నియంత్రణ సాంకేతికతతో శస్త్రచికిత్స సేవలు అందించగలుగు తున్నారు. జిబ్రాల్టర్ హెల్త్ అథారిటీతో కలిసి లండన్లోని కింగ్స్ కాలేజ్ ఆసుపత్రి, గైస్ ఆసుపత్రిలో కన్సల్టెంట్ యూరాలజిస్టుగా ఉన్న డాక్టర్ కల్యాణ్ గుదారు నాయకత్వంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇప్పటివరకు జిబ్రాల్టర్‌లోని రోగులు కొన్ని శస్త్రచికిత్సల కోసం లండన్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు టెలిసర్జరీ అందుబాటులోకి రావడంతో అదేస్థాయి నాణ్యమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంలో రెండు శస్త్రచికిత్సలు పూర్తికాగా మూడోది త్వరలో చేయనున్నారు. భౌగోళిక దూరాలను అధిగమించి నిపుణ వైద్యసేవల్ని రోగులకు చేరువ చేయడానికి ఆధునిక సాంకేతికత దోహదపడుతోందని డాక్టర్ కల్యాణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచ వైద్యరంగంలో టెలిసర్జరీ వైద్య సేవల విస్తరణకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

### ట్రంప్‌ను వదిలిపెట్టం !
### ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి లారిజాని

టెహ్రాన్ : సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీని హత్య చేసిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చరించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మేం ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ హత్యకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.

## పశ్చిమాసియా పరిణామాలు ఆందోళనకరం
### విదేశాంగ మంత్రి జయశంకర్



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్‌లు రాజ్యసభలో పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ప్రాంతీయ ఉద్రిక్తతలపై మాట్లాడుతూ .... సమస్యలకు చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుక్కోవాలని భారత్ విశ్వసిస్తోందని చెప్పారు. ప్రధాని మోడీ ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారని ఆయన అన్నారు. సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి ప్రాంతంలోని పరిస్థితులను అంచనా వేస్తున్నామని, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని జయ శంకర్ అన్నారు. ఇరాన్‌లో వేలాది మంది భారతీయులు వున్నారని, కొందరు చదువు కోసం వెళ్లగా, మరికొందరు ఉద్యోగాల కోసం వెళ్లారని చెప్పారు.

దేశ ఇంధన భద్రతకు ఈ ప్రాంతం కీలకమని, ఆయిల్-గ్యాస్ సరఫరా కంపెనీలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవ సరం కాని పర్యటనలు మానుకోవాలని భారతీయులకు మంత్రి సలహా ఇచ్చారు.

## నేపాల్‌లో ఆర్ఎస్‌పీ ప్రభంజనం

- సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం
- ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న బాలేంద్ర!



కార్మాండూ: హిమాలయ దేశం నేపాల్ రాజకీయ నాయకత్వంలో తరం మార్పిడి ఖాయమైంది. దశాబ్దాలుగా దేశంలో వేళ్లూను కొని ఉన్న పార్టీలను మట్టికరిపిస్తూ.. 'రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ)' తాజా సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన జెన్ జీ నేత బాలేంద్ర షా (బాలెన్) నూతన ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేపాల్ పార్లమెంటులో మొత్తం 275 స్థానాలు ఉన్నాయి. వాటిలో 165 సీట్లకు సభ్యులను ప్రత్యక్ష ఓటింగ్ విధానంలో ఎన్నుకుంటారు. మిగతా 110 స్థానాలను దామాషా విధానంలో భర్తీ చేస్తారు. ఈ నెల 5న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ప్రత్యక్ష ఓటింగ్ జరిగిన 165 స్థానాలకుగాను ఇప్పటి వరకూ 159 చోట్ల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో ఆర్ఎస్‌పీ 122 సీట్లు గెల్చుకుంది. 17 సీట్లతో నేపాలీ కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. మాజీ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి నేతృత్వంలోని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) ఖాతాలో ఇప్పటి వరకు ఎనిమిది సీట్లే చేరాయి. మరో రెండు చోట్ల అది ఆధిక్యంలో ఉంది. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ ఏడు సీట్లు దక్కించుకుంది. కార్మాండూ లోయలోని మూడు జిల్లాల్లో మొత్తం 15 నియోజక వర్గాలను ఆర్ఎస్‌పీ క్లీన్‌స్వీప్ చేసింది. 35 ఏళ్ల బాలెన్ ప్రధాని పీఠమెక్కితే.. నేపాల్‌లో ఆ పదవిని అధిష్ఠించిన తొలి మాధేసీ నేతగా, అత్యంత పిన్న వయసు ప్రధానమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. ఝూపా-5 నియోజక వర్గంలో కె.పి.శర్మ ఓలిని బాలెన్ 50 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే. ఆర్ఎస్‌పీని 2022లో రవి లమిచానె స్థాపించారు. ఈ ఎన్నికల్లో ఆయన చిత్వాన్-2 నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందారు.

## అంతర్జాతీయ న్యాయం చచ్చుబడిపోయింది !

- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో రష్యా వ్యాఖ్య
- భద్రతా మండలి పి-5 భేటీకి పిలుపు

మాస్కో / టెహ్రాన్ : ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధోన్మాదంతో దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ న్యాయం చచ్చుబడి పోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు (పి-5) తక్షణమే భేటీ కావాలని పిలుపునిచ్చింది. ప్రపంచ భద్రత, సుస్థిరతలపై చర్చించేందుకు పి-5లోని రష్యా, చైనా, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ భేటీ కావాలని తమ అధ్యక్షులు పుతిన్ కోరుకుంటున్నారని రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పుతిన్ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు భేటీ కావాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్-19 సంక్షోభ కాలానికి ముందు కూడా ఒకసారి ఇదే ప్రతిపాదనను పుతిన్ చేశారని ఆయన గుర్తు చేశారు. అంతర్జాతీయ న్యాయం అనేది దాదాపు నశించిపోయిందని, ఇలాం టప్పుడు అంతర్జాతీయ న్యాయంలోని నిబంధనలు, సూత్రాలను అనుసరించమని ఇతరులకు ఎలా చెప్పగలమో తనకు అర్థం కావడం లేదన్నారు. కనీసం అంతర్జాతీయ న్యాయం అంటే ఏమిటో నిర్వచించే పరిస్థితిలో కూడా ఇప్పుడెవరూ లేరని ఆయన తెలిపారు. వాస్తవానికి అంతర్జాతీయ న్యాయం అనేది ఇంకా మిగిలి లేదని పెస్కోవ్ పేర్కొన్నారు.

## సాధారణ కంటి తనిఖీ
## గ్లాకోమా నివారణకు కీలకం




**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** నాయుడుతోట లోని , శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో మార్చి 8 నుండి -- 14వరకు , గ్లాకోమా వారోత్సవాన్ని నిర్వహిస్తుంది, ఆసుపత్రిలో నీటికాసు కంటి వ్యాధి (గ్లాకోమా) కారణాలు, నివారణ మరియు ప్రభావాన్ని హైలైట్ చేస్తూ వరుస అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి.ఆర్) కె బంగార్రాజు తెలిపారు. వారం రోజుల ప్రచారంలో , మార్చి 9న నాయుడుతోటలోని ప్రధాన ఆసుపత్రి నుండి వేపగుంట జంక్షన్ వరకు మరియు ఆసుపత్రి వరకు, గ్లాకోమా వైపు దృష్టిని ఆకర్షించే ర్యాలీని నిర్వహించారు . గ్లాకోమా ను తరచుగా నిశ్శబ్దంగా దృష్టి దోచే దొంగ అని పిలుస్తారు. ఈ ర్యాలీని శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ. కృష్ణ కుమార్ జెండా ఊపి ప్రారం భించారు. గ్లాకోమా విభాగం అధిపతి డాక్టర్ టి. రవీంద్ర ర్యాలీ కి నాయకత్వం వహించారు. డాక్టర్ మంజువల్లి, డాక్టర్ కవితా దేవి, డాక్టర్ కీర్తన, డీటీ దిత్స దత్తా, డాక్టర్ డీఎన్బీలు, సహోద్యోగులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని, అవగాహనను వ్యాప్తి చేయడంలో సమాజ భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ, గ్లాకోమా అనేది కంటి వ్యాధుల సమూహం అని నొక్కి చెప్పారు. ఇది ఆప్టిక్ నాడిని తిరిగి మార్చలేని విధంగా దెబ్బ తీస్తుంది, దీనివల్ల దృష్టి నష్టం మరియు తీవ్రమైన సందర్భాల్లో అంధత్వం ఏర్పడుతుంది. సమర్థవంతమైన నిర్వహణకు ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సకాలంలో జోక్యం చేసుకోవడానికి మరియు రోగికి మెరుగైన ఫలితాలను సాధించడానికి ఆధునిక సాంకేతికత వీలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ర్యాలీని సజావుగా నిర్వహించినందుకు శంకర్ ఫౌండేషన్ పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియచేసింది.



## డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శంఖుస్థాపన చేసిన రోడ్డు పనులు మొదలు పెట్టాలని రోడ్డుపై వంటావార్పు



**అనంతగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు మొదలుపెట్టాలని కోరుతూ వినూత్నంగా ఆదివాసి గిరిజనులు ఆందోళన

దాసరితోట. నుండి మెట్టపాలెం బీ.టి రోడ్డు పనులు మొదలు పెట్టాలి- వారం రోజుల్లో పనులు మొదలు పెట్టకపోతే జరగబోయే విశాఖపట్నం జిల్లాపరిషత్ పాలకవర్గం సమావేశం వద్ద డోలీలతో ఆందోళన నిర్వహిస్తాం అడవి తల్లి బాట నా. 2 రెండో విడత డిప్యూటీ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసి11 నెల అవుతున్న రోడ్డు పనులు మొదలుపెట్టలేదు. తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలని మెట్టపాలెం ఆదివాసి గిరిజనులు మెట్టపాలెం గ్రామంలో రోడ్డుపై వంట వార్పు నిర్వహించడం జరిగింది . అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చిలకల గడ్డ పంచాయతీ మెట్టపాలెం గ్రామంలో35 కుటుంబాలు ౹ాఖ+ ఆదివాసీ180 మంది గిరిజను లు జీవనం సాగిస్తూ ఉన్నారు. దాసరి తోట నుండి మెట్ట పాలెం గ్రామం వరకు4 కిలోమీటర్లు దూరం మూడు కోట్ల73 లక్షల 11 వేల రూపాయలు విధులుతో+ూ. ఌ. చీూ:35.లోఖ 23-1-2025. పంచాయతీ రాజ్ ( ప్రాజెక్ట్) డిపార్ట్మెంట్ దీ.ు నిర్మాణం చేపట్టాలని. అడవి తల్లి బాట 2.0 కార్యక్రమంలో భాగంగా గౌరవ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ 2025 ఏప్రిల్ తేదీ :8 నా దుంబ్రిగూడ మండలంలో దాసరి తోట నుండి మెట్టపాలెం గ్రామానికి రోడ్డు పనులు శంకుస్థాపన చేశారు. నేటికీ11 గడిస్తున్న రోడ్డు పనులు మొదలు పెట్టలేదు. వర్షాకాలం వస్తుంది. నడవడానికి కూడా అవకాశం లేదు. వర్షాకాలం ముందే పనులు ప్రారంభించాలి. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని డోలు మాత ల తో ఆందోళన వేస్తాం.

జన్మన్ ౹ాఖ+ మెట్టపాలెం గ్రామాన్ని ఎంపిక చేశారు : జూన్ ఈ నెల తేదీ 26.2024 సంవత్సరంలో అప్పటికి ఋణూ ౹ూ అభిషేకు గారు మెట్టపాలెం గ్రామాన్ని జన్మన్ గ్రామ సభ నిర్వహించారు. రోడ్డు. కమ్యూనిటీ హాలు. గిరిజన మత్స్యకారులకు బోట్లు వల్లలు. కమ్యూనిటీ హాలు. డోక్రా మహిళలకు టాకులు తయారు చేసేందుకు కుట్టుమిషన్ ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని. గ్రామ సభలో తీర్మానం చేశారు. నేటికీ ఏమి అమలు కాలేదు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని శోభ మధు. శోభ అప్పలస్వామి వార్డు సభ్యులు. కిలో రమేష్ శోభ సన్యాసమ్మ కిల్లలో అప్పల నరసమ్మ. కిల్లలో రావులమ్మ తదితరులు పాల్గొన్నారు తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలి. లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డోలి యాత్ర నిర్వహిస్తాం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు,తెలిపారు,

## ఏపీ జేఏసీ లో అనంతగిరి మండల ఉపాధ్యాయులకు అవకాశం

**అనంతగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** జనరల్ సెక్రటరీ గా యస్, గురుదొర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా పుడిగి దేముడులకు అవకాశం ఏపీ జేఏసీ ఎన్నికలు నిన్న పాడేరు లో నిర్వహించడం జరిగింది ఆ ఎన్నికలలో అనంతగిరి మండల ఉపాధ్యాయులుకు యస్, గురుదొర డీటీఫ్ జిల్లా అధ్యక్షులు వారికీ మరియు పుడిగి దేముడు యూటిఫ్ జిల్లా కార్య దర్శి గార్లకు ఏపీ జేఏసీ లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పై నిరంతరం పోరాడు తుంటాము ఉద్యోగ





ఉపాధ్యాయుల సమస్యలు పోరాడి సాధించుకుంటాము

